ప్రజాసేవే ధ్యేయం

కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, జనవరి 19 : ప్రజాసేవే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం సనత్‌నగర్ డీఎస్ఎం కాలనీలో వివిధ విభాగాల అధికారులతో కలిసి కాలనీ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వేలాది కోట్ల నిధులతో చేపట్టిన వైట్ ట్యాపింగ్, సీసీ రోడ్లు, విద్యుత్, మంచినీటి, డ్రైనేజీ, వీధి దీపాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు, బస్తీ దవాఖానలు, పార్కులు, వరదనీటి కాలువల నిర్మాణాలు, గ్రంథాలయాలతో పాటు ఆలయాల అభివృద్ధి వంటి అంశాలకు పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫతేనగర్ ఫ్లై ఓవర్ విస్తరణ, సనత్‌నగర్ బాలానగర్ అండర్ పాస్ నిర్మాణాల వంటివి చేపడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాల్సిన ఆ పనులను ముందుకు సాగనీయడం లేదని విమర్శించారు. ఇంకా అనేక అభివృద్ధి పనులకు సంబంధించి తాను గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన నిధులను కూడా ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. కాలనీలో రోడ్లు, పారిశుధ్యం, విద్యుత్ సమస్యల పరిష్కారానికి త్వరలోనే సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార చర్యలు చేపడతానన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి, జలమండలి జీఎం హరిశంకర్, జీహెచ్ఎంసీ డీఈ వాసుదేవరెడ్డి, ఏఎంవోహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి, జామా మసీదు జాఫ్రి (సనత్‌నగర్) అధ్యక్షుడు సయ్యద్ నొమానుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, సురేశ్‌గౌడ్, ఖలీల్ బేగ్, రాజేశ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ఉపాధ్యాయుల హామీలు అమలు చేయాలి

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

కవాడిగూడ, జనవరి 19: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి సంఘాలతో చర్చించి 1 జూలై 2023 నుంచి అమలు చేయాలని, బకాయిపడిన నాలుగు వాయిదాల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లోని దోమలగూడ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు చావరవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రిటైర్మెంట్ వయసు పెంపు ఆర్థిక సమస్యలకు పరిష్కారం కాదన్నారు. పెన్షనర్ల చెల్లింపులు వాయిదా వేయడం కోసం ఉద్యోగ విరమణ వయస్సును పెంచాలన్న ఆలోచన సరైంది కాదని, ఆ ప్రతిపాదనను విరమించుకొని పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, యూఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలని, గురుకులాల పనివేళలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్చాలన్నారు. రాష్ట్ర బడ్జెల్‌లో విద్యకు 15 శాతం కేటాయించాలని, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను ప్రభుత్వం అరికట్టాలని, జీడీపీలో 6శాతం విద్యకు కేటాయించాలని, ఎన్‌ఈపీ 2020ని రద్దు చేయాలని, జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పాత విధానంలో 8 లక్షలకు పెంచాలని , పొదుపు మొత్తాలపై రాయితీ 5లక్షలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమావేశంలో తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్, ఉపాధ్యక్షుడు కె.జంగయ్య, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, రాములు, సమ్మరావు, రంజిత్‌కుమార్, నాగమణి, సత్యానంద్, మల్లారెడ్డి, రవికుమార్, శ్రీధర్, రవిప్రసాద్‌గౌడ్, జ్ఞానమంజరి, వెంకటప్ప, సింహాచలం, యాకయ్య, మాణిక్‌రెడ్డి పాల్గొన్నారు.



మేఘనను సన్మానించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్

క్రీడాకారులకు ప్రోత్సాహకం అందజేస్తాం

ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, జనవరి 19: క్రీడల్లో రాణిస్తున్న వారికి ప్రోత్సాహకం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఇంటర్నేషనల్ కరాటే పోటీలకు సిద్ధమైన వీరమల్ల మేఘనను ఆదివారం ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మేఘన గోల్డ్ మెడల్, ఇటీవలే ఢిల్లీలో జరిగిన పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించింది. వచ్చే నెలలో దూబాయ్‌లో జరిగే ఇంటర్నేషనల్ పోటీలకు మేఘన సెలక్ట్‌కావడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. మేఘనకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, కవాడిగూడ అధ్యక్షుడు శ్యామ్‌యాదవ్, మేఘన తండ్రి వీరమల్లు శ్రీనివాస్, ఘంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీసంప్రదాయానికి ప్రతీక ముగ్గులు

ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, జనవరి 19: తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం పద్మశాలీ సంఘం అధ్యక్షుడు సుధేష్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠాగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మన సంస్కృతీసంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ నాయకులు ఎం.ఎన్.శ్రీనివాస రావు, ముఠా జైసింహ, కార్పొరేటర్ సుప్రియగౌడ్, నవీన్‌గౌడ్‌ను సంఘం అధ్యక్షుడు సుధేష్ సన్మానించారు. పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మహిళా అధ్యక్షురాలు బోనం ఊర్మిల, నాయకులు మంధన దశరథ, రాజు, గణేశ్, ప్రశాంత్, బన్నీ, శ్రీను, నిర్మల, అరుణ, రూప, చంద్రకళ, నారాయణమూర్తి, సతీశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న తన వ్యక్తిగత సహాయకుడు వెల్లంకి హరీష్ తండ్రి సుదర్శన్‌రావును ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బీకేగూడలోని వారి నివాసంలో పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సంతోశ్‌మణికుమార్, అశోక్‌యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, శ్రీహరి, కూతురు నర్సింహ, రాజేశ్‌ముదిరాజ్, శేఖర్ ఉన్నారు.

- అమీర్‌పేట్, జనవరి 19

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

బన్సీలాల్‌పేట్, జనవరి 19 : గుండెపోటు వచ్చిన సమయంలో ప్రాణాలను కాపాడే సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసిస్టేషన్) చేసే పద్ధతిపై నగర పౌరులకు అవగాహన కల్పించి, ఉచిత శిక్షణ, సర్టిఫికెట్లను ఇస్తున్నామని గాంధీ మెడికల్ కాలేజీ ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు జిఆర్.లింగమూర్తి అన్నారు. ఆదివారం గాంధీ దవాఖాన ఆవరణలోని ఆలుమ్ని భవనంలో జరిగిన ప్రారంభోత్సవానికి గాంధీ మెడికల్ కాలేజీ ఆలుమ్ని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజారెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, గ్లోబల్ అలయెన్స్ అధ్యక్షుడు రవీందర్ సురకంటి, ప్రతినిధులు మహేశ్వర్‌రెడ్డి, వేమూరి మూర్తి, రాజశేఖర్, డెన్నిస్ మెకాలే (చికాగో), మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కే.ఇందిర, పూర్వ ప్రిన్సిపాల్ నర్సింగ్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన సమయంలో గోల్డెన్ హవర్‌గా పరిగణించే గంటసేపటిలో సీపీఆర్ ద్వారా ఛాతిపై మర్దన చేయడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించగలమని అన్నారు. బాధితుడిని ఆస్పత్రికి తీసుకువెళ్లేలోగా బతికే అవకాశాన్ని పెంచవచ్చని తెలిపారు. గత నాలుగేండ్లలో 20 వేల మంది నగర ప్రజలకు ఉచిత శిక్షణ అందించామని అన్నారు. 25 ఏండ్లుగా ఆలుమ్ని అసోసియేషన్ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలపై రూపొందించిన ప్రత్యేక సావనీర్‌ను అతిథులు విడుదల చేశారు. ఉచిత శిక్షణ ఇస్తున్న ఇన్‌స్ట్రక్టర్‌లను సన్మానించి, మెమెంటోలను అందజేశారు. గాంధీ మెడికల్ కాలేజీ ఆలుమ్ని అసోసియేషన్, జీఎంసీ గ్లోబల్ అలయెన్స్, అమెరికన్ హార్ట్ అసోసియేషన్, జనహిత సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరం జనవరి 20, 21వ తేదీల్లో కూడా ఉంటుందని, ఆసక్తి గలవారు నేరుగా వచ్చి హాజరుకావొచ్చని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధి నర్సింహమూర్తి తెలిపారు.

సీపీఆర్‌పై శిక్షణ పొందుతున్న విద్యార్థులు

సంస్కృతీసంప్రదాయానికి ప్రతీక ముగ్గులు

ఎమ్మెల్యే ముఠా గోపాల్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ నాయకులు ఎం.ఎన్.శ్రీనివాస రావు, ముఠా జైసింహ, కార్పొరేటర్ సుప్రియగౌడ్, నవీన్‌గౌడ్‌ను సంఘం అధ్యక్షుడు సుధేష్ సన్మానించారు. పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మహిళా అధ్యక్షురాలు బోనం ఊర్మిల, నాయకులు మంధన దశరథ, రాజు, గణేశ్, ప్రశాంత్, బన్నీ, శ్రీను, నిర్మల, అరుణ, రూప, చంద్రకళ, నారాయణమూర్తి, సతీశ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న దళిత కళా మండలి అధ్యక్షుడు మాస్టార్జీ

బొల్లారం, జనవరి 19 : ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగబోయే 'వేల గొంతులు-లక్ష డప్పుల' ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర దళిత కళామండలి అధ్యక్షుడు మాస్టార్జీ పిలుపునిచ్చారు. కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు పరిధిలోని ఆదర్శనగర్‌లో కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ నాయకులు మురళీ ఆధ్వర్యంలో 'వెయ్యి గొంతులు-లక్ష డప్పుల' సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర దళిత కళా మండలి అధ్యక్షుడు మాస్టార్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుప్రీం కోర్టు తీర్పు మేరకు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందేనని, లేకుంటే ప్రభుత్వానికి చావు డప్పు తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం వర్గీకరణ చేయాలంటే మాదిగలంతా మరో పోరాటానికి ఏకం కావాలని కోరారు. సమావేశంలో సీఎల్.యాదగిరి, పరశురాం, అశోక్, నర్సింగ్‌రావు, బాల్‌రాజు, సుదర్శన్, రమేశ్, ఉమేశ్, నవీన్, శ్రీనివాస్, సుధాకర్, బాలకృష్ణ, నర్సింహరాజు, చందర్ పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానం

బొల్లారం, జనవరి 19 : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని తిరుమలగిరి ఏసీపీ జి.రమేశ్ అన్నారు. కంటోన్మెంట్ తిరుమలగిరిలోని కాంబాట్ తైక్వాండో స్పోర్ట్స్ అకాడమీలో తైక్వాండో శిక్షణలో కాంబాట్ ట్రైనింగ్ మాస్టారు నరసింహ ఆధ్వర్యంలో బ్లాక్‌బెల్ట్‌లో రాణించిన విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తిరుమలగిరి ఏసీపీ జి.రమేశ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేశ్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడం చాలా ప్రాముఖ్యమని తెలిపారు. విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్ నేర్పిస్తున్న మాస్టర్ నరసింహాలును అభినందించారు. అనంతరం తైక్వాండో మార్షల్ ఆర్ట్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అకాడమీ సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేసిన ఏసీపీ రమేశ్, సీఐ నాగరాజు, మాస్టారు నరసింహులు

25న సేవాసంఘం ఎన్నికలు

సంఘం నాయకులకు నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాసరావు

కవాడిగూడ, జనవరి 19 : రంగానగర్ యువజన సేవాసంఘం ఎన్నికలను ఈ నెల 25న నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు మల్లేశ్, నర్సింగ్‌రావు, ఈశ్వర్, శంకర్ తెలిపారు. రంగానగర్ సేవాసంఘం ఎన్నికల నామినేషన్లకు ఆదివారం చివరి రోజు కావడంతో అధ్యక్ష పదవికోసం వివిధ పార్టీల నాయకులు నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ నాయకుడు వై.శ్రీనివాసరావు, నగేశ్, ఆర్.రవికుమార్ సంఘం నాయకులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. సంఘం ఎన్నికల్లో గెలిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

బాలికలకు ఉచిత కరాటే శిక్షణ

కాచిగూడ,జనవరి 19: మహిళలు, బాలికలు కరాటే నేర్చుకోవడానికి ముందుకు రావాలని కరాటే మాస్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 31 వరకు మహిళలు,బాలికలకు ఉచిత కరాటే శిక్షణ ఇవ్వన్నుట్లు ఆయన పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ కోసం మహిళలు, యువతులు కరాటేను తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9494112424 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

ఐలాపూర్ రాజగోపాల్‌నగర్ అసోసియేషన్ డిమాండ్

కవాడిగూడ, జనవరి 19: అధికారుల ప్రోద్బలంతో తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సృష్టించి తమ భూమిని కబ్జా చేశారని ఐలాపూర్ రాజగోపాల్‌నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ ఆరోపించారు. 40 సంవత్సరాల కిందట సేల్‌డీడ్ ద్వారా స్థలాలను కొనుగోలు చేశామని తెలిపారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద బాధితులు పెద్ద ఎత్తున హాజరై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయంలో మూడు కేసుల్లో తమకు న్యాయంగా తీర్పు వచ్చిందన్నారు. కానీ ఈ స్థలం తమదంటూ కొంతమంది కబ్జాదారులు ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. తమ స్థలాల్లో కబ్జాలు చేసిన వారిపై పలుమార్లు ఫిర్యాదు చేస్తే గతంలో 250 కట్టడాలను కూల్చివేసారని అన్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ పరిధిలోని రాజగోపాల్ నగర్ లేఅవుట్ లోని సర్వేనంబర్ 119 నుంచి 220 వరకు 408 ఎకరాలకు పైగా కోర్టుకేసు పరిధిలో ఉందన్నారు. ఈ భూమిలో ఎలాంటి క్రయవిక్రయాలు, లావాదేవీలు జరుపరాదని కోర్టు స్టేటస్కో ఇచ్చినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు, న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాలన్నారు. 40 సంవత్సరాల కిందట తాము కష్టపడి కొనుగోలు చేసిన స్థలాలు కబ్జాకు గురికాకుండా చూడాలని, తమకు న్యాయం జరిగే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, కోశాధికారి కె.రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు మాధవి, సుదర్శన్ పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

సెట్విన్‌లో ఉపాధి కోర్సులకు

దరఖాస్తుల ఆహ్వానం

కవాడిగూడ, జనవరి 19: ముషీరాబాద్ సెట్విన్ కేంద్రంలో వివిధ ఉపాధి కోర్సుల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్విన్ కేంద్రం ఇన్‌చార్జి సత్యవతి తెలిపారు. పదో తరగతి పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నామమాత్రపు ఫీజుతో స్వల్ప కాల వ్యవధిలో కంప్యూటర్ బేసిక్స్, అకౌంట్ ప్యాకేజ్, ఎంఎస్ ఆఫీస్, హార్డ్‌వేర్, ఎయిర్‌కండీషన్, రిఫ్రిజిరేషన్, డీటీపీ, మొబైల్ సర్వీసింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ తోపాటు 24 రకాల కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు ఆమె తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని చెప్పారు. వివరాలకు 9110534518 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

సమావేశంలో పాల్గొన్న నాయకులు

బన్సీలాల్‌పేట్, జనవరి 19 : ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని సనత్‌నగర్ నియోజకవర్గం మాదిగ హక్కుల, అభివృద్ధి ఐక్యత జేఏసీ కమిటీ నాయకులు అన్నారు. ఆదివారం బోయిగూడలోని గొల్లకొమరయ్య కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం కాలనీ అధ్యక్షుడు కేఎమ్.కృష్ణ, కార్యదర్శి నర్సింగ్ రావు ఆధ్వర్యతన జరిగిన సమావేశంలో ప్రజాగాయకుడు ఎన్‌వై.అశోక్, ఎమ్మార్పీఎస్ నాయకుడు సత్యం, జర్నలిస్టు మహేందర్, జేఏసీ నాయకులు సుదర్శన్‌బాబు, మహేశ్, శివకుమార్‌లాల్, కె.లక్ష్మీపతి, ఎస్.రాజు మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణలో వర్గీకరణ అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగబోయే 'లక్ష డప్పులు-వేల గొంతులు' సభను విజయవంతం చేయాలని ఈ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్ డి.రాజు, జేఏసీ నాయకులు బి.మహేశ్, గిరి, దేవేందర్, విజయ్‌శంకర్, మల్లేశ్, ప్రభాకర్, కుమార్, గోపన్న, వినోద్, మనీశ్, పెద్ద ఎత్తున మాదిగ జాతి నాయకులు పాల్గొన్నారు. ఏండ్ల తరబడి మాదిగ జాతికి జరుగుతున్న అన్యాయాలపై ప్రజాగాయకులు పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలి

కవాడిగూడ, జనవరి 19: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని మాజీ కార్పొరేటర్ కల్పనాయాదవ్ అన్నారు. కార్మిక నేత ప్రభాకర్‌యాదవ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ముషీరాబాద్‌లోని రెయిన్‌బో హోం అనాథాశ్రమంలో పిల్లలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా కల్పనాయాదవ్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు లింగాల శ్రీకాంత్‌గౌడ్, అనిల్‌యాదవ్, మోహన్‌దాస్, ఇందిరాప్రియదర్శని, రజిని తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వ్యవసాయ మార్కెటింగ్

విధానాన్ని రద్దు చేయాలి

చిక్కడపల్లి, జనవరి19 : బీజేపీ కేంద్ర ప్రభుత్వ జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేసి ఎంఎస్‌పీ చట్టం రైతు రుణమాఫీ రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని తెలంగాణ రైతాంగ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కుల వెంటయ్య, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ మార్కెటింగ్‌ను ప్రైవేట్ పరం చేసిందని మండిపడ్డారు. రైతు డిమాండ్లు అమలుకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న దేశ రైతు నేత జగీత్‌సింగ్ దల్లేవాల్‌కు ప్రాణహాని జరుగకుండా కపాడాలన్నారు. ఆయనకు ఏమైనా జరిగితే కేంద్ర ప్రభుత్వమే బాధ్యతవహించాలని అన్నారు. అదే విధంగా ఆర్ఆర్ఆర్ పక్కన వివిధ కంపెనీలను ఏర్పాట చేస్తూ సన్న, చిన్న కారు రైతు భూముల తీసుకోవద్దని డిమాండ్ చేశారు. రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం, జి.గోపాల్, రాంబాబు, ఇంద్రసేన, లక్ష్మీపతి, రాజు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న హిందూ ట్రస్ట్‌బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్, సభ్యులు

కాచిగూడ,జనవరి 19: మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం ప్రగతి పథంలో పయనిస్తుందని హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ అన్నారు. హిందూ శ్మశాన వాటిక ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో ఉచిత కుట్టు,మగ్గం శిక్షణ శిబిరంలో పొంది ప్రతిభ చూపిన మహిళలకు ఆదివారం హర్ప్‌సపెంట శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆయన సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. మహిళల ఉపాధి కోసం ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో గత కొన్నేండ్లుగా ఉచితంగా కుట్టు, మగ్గం శిక్షణ, పలు ఉపాధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు కుశాల్, రాజ్‌కుమార్‌విగ్, సాయిగిరిధర్, సి.నందకిషోర్ యాదవ్, విజయ్‌కుమార్, భీమాగౌని కృష్ణాగౌడ్, రతన్ విద్యాసాగర్, డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు, దల్వీర్‌సింగ్, సత్యనారాయణ, నర్సింహులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా సాహిత్య వికాసానికి

లక్ష్మణరావు రచనలు దోహదం

పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

కవాడిగూడ, జనవరి 19: తెలుగు భాషా సాహిత్య ఉన్నతికి విశేష కృషి చేసిన కొమర్రాజు వెంకటలక్ష్మణరావు నేడు చరిత్ర పుటల్లో మరుగున పడటం విచారకరమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. గానసభ నిర్వహణలో శ్రీత్యాగరాయ గానసభలోని లలిత కళా వేదికపై జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమంలో భాగంగా కొమర్రాజు వెంకటలక్ష్మణరావు యాదిలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో గ్రామస్థాయి నుంచి ఎదిగిన వ్యక్తి లక్ష్మణరావు అన్నారు. ఉర్దూభాషా రాజ్యమేలుతున్న సమయంలో తెలుగు భాషా సాహిత్య వికాసానికి లక్ష్మణరావు రచనలు దోహదపడ్డాయన్నారు. ఆయన రాసిన విజ్ఞాన చంద్రిక పరిశోధన